దిన పత్రిక
తొలి సమయం

గురువారం , 12 - 2 -2026

# స్వల్ప ఘర్షణలతో ముగిసిన పోలింగ్

**- 19, 47 డివిజన్లో సిపిఐ కాంగ్రెస్ పార్టీని మధ్య ఘర్షణలు**

**- 74. 19శాతం పోలింగ్**







**తొలిసమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 11:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కి తొలిసారిగా జరిగిన ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకున్నాయి. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ముమ్మరంగా పోలింగ్ జరిగినప్పటికీ పాల్వంచలో ప్రాంతంలోని 47వ డివిజన్, రామవరం లోని 19వ డివిజన్ పరిధిలో టిఆర్ఎస్ సీపీఐ కాంగ్రెస్ పార్టీల మధ్యలో ఘర్షను చోటుచేసుకుంది. ఒకానొక దశలో ఎర్రచక్క ధరించి పోలింగ్ బూత్ వద్ద కనిపించిన సిపిఐ కార్యకర్తలు ఎర్ర చొక్కా తీసేయాలంటూ కానిస్టేబుల్ సదురు కార్యకర్తను బెదిరించినట్లు గెలిచింది. ఈ విషయం ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ భాషకు సమాచారం అందడంతో హుటాహుటిన రామవరం ప్రాంతానికి వెళ్లి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కూనంనేని పోలింగ్ బూత్ వద్ద బుద్ధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ని విషయం అడిగి తెలుసుకున్నారు. దీంతో ఆ కానిస్టేబుల్ తమకు డీఎస్పీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నందున తాను ఆ విధంగా అన్నానని తెలిపారు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే అదే పోలింగ్ బూత్ వద్ద నుంచి డిఎస్పి కి ఫోన్ ద్వారా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇరువురి మధ్య కొంతమంది జరిగిన విషయాలపై స్పష్టత రావడంతో ఆ ఎర్రచక్క వివాదం సద్దుమణిగింది. పాల్వంచన 47వ డివిజన్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య ఒక మహిళ ఓటు వేసే విషయంలో రెండు పార్టీలకు మధ్య అవగాహన లేకపోవడంతో గొడవలు జరిగాయి. ఆ రెండు పార్టీల నాయకులు జోక్యం చేసుకొని ఇరువు వర్గాలకు సర్ది చెప్పారు. మొత్తం మీద కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్కు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి వారు ఓటర్లు పోలింగ్ బూతులు వద్దకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 1,34,775 మంది ఓటర్లకు కాను99,992 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ స్టేషన్లో వద్ద రాజకీయ పార్టీలకు సంబంధించి అభ్యర్థులు, వారి అన్యాయాలు పెద్ద ఎత్తున చేరుకోవడంతో పోలీసులు వారిని అదుపు చేసేందుకు కొంత శ్రమకు గురయ్యారని చెప్పక తప్పదు. కొత్తగూడెం, పాల్వంచ డిఎస్పీలు సిఐలు ఎస్ఐలు సిబ్బందితో శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

# ప్రశాంత వాతావరణంలో తొర్రూరు మున్సిపల్ ఎలక్షన్స్

**కాంగ్రెస్ మరియు బి ఆర్ఎస్ హోరాహోరీ**

**మున్సిపల్ చైర్మన్ నువ్వా / నేనా**






**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి11** తొర్రూర్ మున్సిపల్ కేంద్రంలో ఈరోజు జరిగిన 16 వార్డులకు గాను 77.90శాతం పోలింగ్ నమోదు అవ్వడం జరిగింది ఇట్టి ఎలక్షన్లలో హోరాహోరీగా ప్రత్యర్థులు ధనము కానుకలు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రతి ఒక్క ఓటర్ను కలిసి ప్రాధేయపడి కానుకలు సమర్పించుకున్న పార్టీ వ్యవస్థలు ఏ పార్టీ గెలుస్తదో ఊహించలేని పరిస్థితి ఈరోజు సాధారణ మానవుడు ఎలక్షన్లలో పోటీ చేయలేని పరిస్థితి వార్డులలో ఒక్కొక్క వార్డు కౌన్సిలర్ సుమారుగా కోటి రూపాయల అంచనా ఇన్ని రూపాయలు పెట్టినా గెలుస్తాడా కౌన్సిలర్ అవుతాడా నమ్మకం లేని పరిస్థితి ధనంతో ఓటరు మభ్యపెట్టి మందు మత్తులో తోగిసలాడిచ్చిన తొర్రూరు పట్టణంలో బీభత్సం సృష్టించిన ఈరు పార్టీ వ్యవస్థలు రెండు రోజులలో ప్రజలు ఇచ్చే తీర్పు ఏ విధంగా ఉండబోతున్నారని ప్రజలు నాయకులు ఎదురుచూస్తున్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్

**- పోలింగ్‌లో అధిక సంఖ్యలో పాల్గొంటున్న ప్రజలు**



**తొలి సమయం మహబూబాబాద్ ఫిబ్రవరి 11:** పట్టణం గుమ్ముదూరు 13, వ వార్డు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తన ఓటు హక్కును వినియోగించుకున్నారు, పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఏర్పాటుచేసిన 19వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఉదయం నుండి ప్రారంభమైన పోలింగ్ లో ఉత్సాహంగా అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటూ తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు, కుటుంబ సభ్యులు, మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతీ, యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు,ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్, వ్యయ పరిశీలకులు జి. శ్రీనివాస్, జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ పోలింగ్ సరళిని పరిశీలిస్తు అధికారులకు తగు సూచనలు జారీ చేస్తున్నారు, ఇంకా ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్లకు సమాచారం అందించి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన ప్రచారం కల్పిస్తున్నారు..

# కన్నుల పండుగగా ముత్యాలమ్మ జాతర



**తొలి సమయంఇనుగుర్తి, ఫిబ్రవరి 11** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న నాగారం లో శ్రీ ముత్యాలమ్మ తల్లికి బోనాల జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు.ప్రభాత వేళనే వేద పండితులు శ్రీ ముత్యాలమ్మ, మారమ్మ,పెద్దమ్మ,లోతుగుంట మైసమ్మ తల్లులకు సంప్రోక్షణ నిర్వహించారు.దేవస్థానం పునర్ నిర్మాణ దాతలు వద్దిరాజు సోదరులు కిషన్, దేవేందర్, రవిచంద్ర (ఎంపీ), వెంకన్న అందజేసిన పట్టు పీతాంబర వస్త్రాలు, పూలమాలలతో లోకపావనిలకు అలంకరణ చేశారు.సర్పంచి చెడుపాక సుజాత యాకయ్య, ఉపసర్పంచి తుమ్మనపల్లి సతీష్,బైరు అశోక్ గౌడ్, వార్డు సభ్యులతో కలిసి పూజలు చేశారు. వద్దిరాజు దేవేందర్ తో సహా వజ్ర,పద్మశ్రీ గ్రానైట్స్ ప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు, బంధు,మిత్రులు శ్రేయోభిలాషులు అమ్మవారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకుని పులకించిపోయారు.అనంతరం పొట్టేళ్లు, మేకలు,కోళ్లతో భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించారు.సాయంత్రం వేళ భాజా భజంత్రీలు, డప్పు చప్పుళ్ళు, డీజే హోరు,శివశక్తుల పూనకాల మధ్య యువతులు,మహిళలు బోనాలను ఎత్తుకొని సామూహికంగా తరలి వెళ్లి ప్రదక్షిణలు చేశారు. ముత్యాలమ్మ తల్లికి బోనం చెల్లించుకొ ని పాడి పంటలు ఆయురారోగ్యాలతో ప్రజలను సుభిక్షంగా ఉంచాలని వేడుకున్నారు.

# కార్పొరేషన్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న గాయత్రి



**తొలిసమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 11:** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 56వ డివిజన్ నుంచి బరిలో దిగిన బిజెపి అభ్యర్థి సముద్రాల గాయత్రి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 56వ డివిజన్ పరిధిలో ఓటు ఉన్న ఆమె కూలీలైన స్కూల్లో తన ఓటును వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిజెపి ఎన్నికల గుర్తు కమలం గుర్తుపై ఓటు వేసినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

# సైబర్ నేరాల అవగాహన సదస్సు

**- తెలంగాణ గ్రామీణ బ్యాంక్**



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి11** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో హరిపిరాల గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాల నివారణపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలలో అవగాహన కల్పించారు మరియు మొబైల్ ను వాడుతున్న ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి. తెలియని వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వచ్చి లాటరీ తగిలిందని బంపర్ ఆఫర్ వచ్చిందని మీ మీ అకౌంట్లో జమ చేస్తామని మాయమాటలు చెప్పి అకౌంట్ నెంబర్ పాన్ కార్డు నెంబర్ ఆధార్ నెంబర్ లాంటివి అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియపరచకూడదు సామాన్యుల కోసం కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద ఏడాదికి 20 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ప్రమాద భీమ వర్తిస్తుందని ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా ప్రయోజన పథకం రైతులకు క్రాప్ లోన్ సంవత్సరం లోపు రెన్యువల్ చేయించుకోవాలని, అకౌంట్ ఓపెన్ చేసి 10 సంవత్సరాలు దాటిన వారు మళ్ళీ కేవైసీ చేయించుకోవాలని ఇతర పథకాల పట్ల ప్రజల్లో పూర్తి అవగాహన చేసేలా గ్రామ ప్రజలతో సైబర్ నివారణల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అరిపిరాల గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్యాంక్ మేనేజర్ సీతారాములు, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు,బ్యాంక్ మిత్ర అరుణ్, సి ఎ వీరన్న, ఎఫ్ ఏ నరేష్, రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం ప్రతి ఒక్కరికి అమూల్యమైన దశ: ఎంపిఓ రామకృష్ణ




**కొత్తగూడ తొలి సమయం..11 ఫిబ్రవరి 2026** కొత్తగూడ మండల కేంద్రంలో బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రత్యేక అవగాహన ప్రచారం ప్రారంభం చేయబడింది. ఈ కార్యక్రమాన్ని మండల ఎంపీవో రామకృష్ణ ప్రారంభించారు. షేర్ ఎన్జీవో & జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ అవగాహన రథం ద్వారా ప్రజలను బాల్య వివాహాల హానికర ప్రభావాలపై మరింత జాగ్రత్తగా అవగాహన చేయనున్నారు.ఈ సందర్భంగా ఎంపీవో రామకృష్ణ మాట్లాడుతూ, “బాల్యం ప్రతి ఒక్కరికీ అమూల్యమైన దశ. బాల్యవివాహాలు పిల్లల విద్య, ఆరోగ్యం పై నేరుగా ప్రతికూల ప్రభావం చూపుతాయి. మహబూబాబాద్ జిల్లాను, తెలంగాణను బాల్య వివాహాలు లేని జిల్లా, రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి” అని ఆకర్షణీయంగా ప్రజలను ఉద్దేశించారు.కార్యక్రమంలో మండల కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న, ఉమామహేశ్వరి తదితరులు కూడా పాల్గొన్నారు.ఈ రథం ద్వారా ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం బాల్య వివాహాల హానికరత గురించి తెలుసుకోవడం మరియు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడం లక్ష్యం.